# కన్నీటిబిందు

రచన:
శ్రీ ఎ. వి. సీతారామమూర్తి

ఆనందంగా కన్నులు మెరిశాయి. వేయి వెల్గులు కళ్ళతో మెదిలాయి. అనురాగానికీ, అభిమానానికీ ఆలమైనదా వెలుగు. నాలో క్రొత్తదనమిచ్చిన సంతోషమది. సమాజంలో తండ్రిగా మొట్ట మొదట తల్చుకొన్న క్షణమది. శశి ప్రసవించింది. తమ కొక ముద్దుల బాబు. శశి...నా శశి...అందాల రాశి... నన్నొక తండ్రిని చేసింది. ఎంత అదృష్టం! బాబు ఎవరిపోలికో? నా పోలిక వద్దు భగవంతుడా? నా అందాల శశిరూపమే బాబులో ప్రతిబింబింప జేయి తండ్రీ...అనుకున్నాను మదిలో.

పోష్టుమేన్ వెళ్లి పోయినట్లుంది, టెలిగ్రాం మరొకసారి సంతృప్తిగా చదివాను. వెంటనే వెళ్లి బాబును చూడాలనిపించింది. లోపల పోపు వాసన కొడ్తూంది. త్వరగా వంటకానిచ్చి వచ్చి మేను వాల్చేను. శశి నాకళ్లలో మెదులూంది.

'అందాలరాశి' అనుకున్నాను: బాబు వల్ల శశిలో కళ నశించదు కదా...కశిగా ఆమె మిసమిసలాడే చెక్కిళ్లుకొరికి వేయాలనిపించింది. బాబు జ్ఞాపక మొచ్చాడు. అమ్మో...బాబు నొచ్చుకోడూ...ఇక మీదట శశి బాబు పొత్తేనేమో! ఎంతైనా అమ్మ కదూ! అనురాగానికీ అభిమానానికీ అడ్డేలేదు. ఎటొచ్చీ నేనే దూరమౌతానేమో. ఎన్నటికీ కాకూడదు. శశి అలా ఎన్నటికీ కానీయదు. శశి నా పట్ల గౌరవాని కెన్నడూ భంగం వాటిల్లనీయదు. కోరికలు కలలా తేలిపోతున్నాయి.

+ + +

రాత్రి ఏడున్నర అయింది. తిండిమీద ధ్యాసే లేదు. కానీ...చేసిన వంటంతా దండగౌతుంది. ఏవో రెండు మెతుకులు తిని మేను వాల్చేను. మళ్లీ నా శశీ నా ముందు నిల్చింది.

పెళ్ళయి రెండేళ్ళయింది. తమ సంసారంలో ఎటువంటి కలహాలూ రాలేదు. శశి ఉత్తమ ఇల్లాలు. నేనంటే ఎంత ప్రాణం! నాతోనే తనకు లోకమట. నేను లేనిదే లోకమే లేదట. ఎంత మంచితనం! విద్యార్థిగా వుండే కాలంలో కాబోయే భార్యగూర్చి కనిన కలలన్నీ నిజమయ్యాయి. గతం స్మృతిపథంలో మెదిలింది.

---

'అంటే మీవుద్దేశం? ఎవరితో మాట్లాడుతున్నారో తెలుసుకునే మాట్లాడుతున్నారా?'- అడిగాడు ధర్మయ్య.

"తెలుసు. బాగా తెలుసుకునే మాట్లాడుతున్నాం. శరీరంలో, పంచేంద్రియాల్లో పటుత్వం తప్పినా ధనదాహం, అధికారదాహం తీరనందున నోటికొచ్చినట్లల్లా మాటాడి; తనలోని లోపాలు కప్పి పుచ్చుకునేందుకు, ఇతరులపై, పదేపదే నోరు చేసుకునే, ధర్మయ్య అనే ఒక అధర్మ వర్తకునితో——అని, తెల్సే మాట్లాడుతున్నాం. పని చేయించుకునేందుకు కావల్సింది అధికారం కాదు. మంచితనం-" శలవ్-అంటూ ఎవరి సీట్లలో వాళ్ళు కూర్చుని పనులు చేసుకో సాగారు.

ఆ తర్వాత కొద్ది కాలానికి, ధర్మయ్య పిచ్చెత్తి పోయాడని అంటారు. మరేమో? నాకు తెలీదు.

"ఏరా! బియ్యే పాసయినావు. రేపోమాపో సంపాదించుకుంటావు! ఈలోగా పెళ్ళికి నీకే మభ్యంతరం?' ఉద్యోగం నాన్నగారి ప్రశ్నకు జవాబిద్దామన్నా . . పెళ్ళంటే పెద్ద బాధ్యతగా బరువుగా వూహించుకున్న నాకు అప్పుడు అనవసరమనిపించింది.

"ఇప్పుడేం తొందరలే నాన్నా. . . ఏదో ఒక వుద్యోగం దొరికాక. . .'

'దొరుకుతుందిలేవోయ్! ఇంతటి వుద్యోగమూను. రేప్పొద్దు, ఏ వుద్యోగమే దొరికిందనుకో, పరాయి వూరు వేస్తే వక్కడికి నీవెళ్ళ లేవుగా? మీ అమ్మరాదు, కాబట్టి ఆ మూడు ముళ్లూ పడ్డాక. . . నీగురించి బెంగవుండదు నీకు వుద్యోగమే కాకపోతే నీపెళ్ళాన్ని పోషించ లేనంతటి వారిమి కాముగా.

నాన్న మాటకు అడ్డు చెప్పటమంటూ ఇంత వరకూ జరగలేదు. ధైర్యం లేక కాదు, అదొక అభిమాన పూర్వకమైన భయం. నాన్నగారు మాట పట్టింపు గల మనిషి, మనిషిలో బాహ్య గంభీరమే గాని మనసు బహు సున్నితమైంది. నా పట్ల ఆయన శ్రద్ధ వహించేది నా చదువు విషయమే అదికూడ పూర్తయింది. అమ్మంటే వున్న చనవు, నాకెందుకో నాన్నగారి పట్ల లేదు. కానీ గౌరవం అధికం. డిగ్రీ కోర్సులో చేరింది మొదలు అతనితో ముక్తసరిగానే మాట్లాడే వాడిని ఇప్పుడూ అంతే. . . మాటకు ఎదురు చెప్పలేక పోయాను.

'మీ యిష్టం నాన్నా' అన్నానే కాని అమ్మతో చెప్పి మాన్పించాలనుకున్నాను. కానీ ఎందుకో విరమించుకున్నా నా ప్రయత్నాన్ని.

పదిహేను రోజులపాటు అదేపనిగా సంబంధాలు వెతికారు కానీ కొన్ని నాన్న గారికి నచ్చనివి.





- శ్రేష్ఠమైన రకం
- తక్కువ ధర
- చిరకాల మన్నిక
- చక్కని అల్లిక



ఇవే

పొన్‌మని బనియన్ల విశిష్టత

(ఏజెంట్లు లేని ఊళ్లో ఏజెంట్లు కావలెను)

: వివరములకు :

పొన్‌మని నిట్టింగ్ కంపెని
పి. ఎన్. రోడ్డు : : తిరుపూరు

PONMANI KNITTING CO.,
P. N. ROAD :: TIRUPUR (SI)

ఆయనగారికి కోడలు ముందు నచ్చాలి తర్వాత కట్నాల విషయం. అప్పుడప్పుడు అమ్మతో అనేవారు. "ఏమేవ్! మన కాబోయే కోడలు ఎలాంటిదై యుండాలనుకున్నావు. తెల్లగా అందంగా వుండాలి ఇది మొదటిది. రెండవది అధమం యస్సల్సీ పాస్ కావాలి, మూడవది గుణం మంచిదై యుండాలి, మరి కట్నాల విషయమంటావా...అది పిల్లనిచ్చేవారి శక్తి.'

కట్నం విషయం అమ్మవాదిస్తే...'అంతేనే అది వారిశక్తి. మనం అబ్బాయిని వారికి అమ్ముకోటం లేదుగా? ఎందుకు బేరం?' అనేవారు. 'ఏమో మీరే సెలక్టుచేయండి.' అనేది అమ్మ.

ఏది ఏమైనా నాన్నగారి సెలక్షనూ నా సెలక్షనూ ఒక్కటి. మా ఇద్దరి యిష్టాలూ ఒక్కటే. అదే విచిత్రం అందుకే నేను అభ్యంతరం చెప్పలేదు. ఒక్క నెల గడవక ముందే నాన్నగారొక సంబంధం కుదుర్చుకొని వచ్చారు. ఫొటో తెచ్చి అమ్మకి చూపిస్తూ "ఇదిగోనేవ్! నీ కాబోయే కోడలు చూసుకో" అన్నారు. అమ్మ మురిసిపోయింది నేనూ చూశాను. పేరు శశికళట. అందంగా, సుకుమారంగా కళకళలాడే నిండు యౌవ్వనంతో నిండు జాబిలిలా వుందా ముఖము. అంతే...అంగీకారం తెలియజేశాను.

పెళ్లి...ఘనంగానే జరిగింది. ఆమె పుట్టింటివారూ ఆస్తిపరులే. నిర్ణయాలు లేకపోయినా కట్నం ఎక్కువే ఇచ్చారు. ఒక్కతే కూతురు కావటాన్ని తనని ఇల్లరికానికి కూడ రమ్మన్నారు. కానీ...నాన్నగారందుకు వప్పుకోలేదు. కారణం...నేనూ ఒక్కడనే కొడుకును కావటం వలన.

ఆనాడు...శోభనం గదిలో శశికళను చూశాను. వళ్ళంతా అదో మాదిరిగా పట్టు తప్పింది. దేవతలా కనుపించింది. తెల్లని మేను, నిగనిగలాడే ఆ కళ్లూ బంధించి వేశాయి. ఆ కళ్ళల్లో నిండి వుండే వెలుగుతో పాటు కొంచెం చిలిపితనం కూడ కలసి వుందనే అనుమానం. ఎఱ్ఱటి పెదిమలు...అబ్బ వర్ణనాతీతం. ఆమె నాభార్య...అబ్బ ఎంత అదృష్టం అనిపించింది. మెల్లగా లేచి వెళ్లాను ఆమె కదలలేదు. చూపులు భూమికి తాకుతున్నాయి. ముంగురులు విశాలమైన నుదుటిపై వరుసగా ఆక్రమించుకున్నాయి. మిసమిసలాడే ఆమె బుగలు ముద్దొస్తున్నాయి. మెల్లగా ముఖము నావైపు త్రిప్పు

Regd. Trade Mark

DOVETEX
TRADE MARK

No. 162919

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!

ఫోన్ : 2217 తంతి : "డౌటెక్స్"

డౌటెక్స్ కంపెని

(ఉత్పత్తిదారులు, రవాణాదార్లు)

బెడ్ షీట్స్-టవల్స్, ధోవతులు, టర్కీ టవల్సు మొదలైనవి.

చేనేత బట్టలు మరియు నూలు వ్యాపారస్తులు.

నెం, 14, మహల్ 2వ వీధి, మధురై (S.I)

కున్నాను. ఆమె శాంతంగా దీర్ఘంగా తదేకంగా నా కళ్ళల్లోకి చూసి తల దించుకొంది.

'శశీ' అన్నాను మెల్లగా. సిగ్గే జవాబైంది. 'నీవెవరివో తెలుసా? నేటినుండీ నా అర్థాంగివి' అన్నాను. 'అది నా అదృష్టం' అంది శశి మెల్లగా. ఆమెలో సిగ్గు మాయమైంది. సౌమ్యంగా శాంతంగా నన్ను తిలకించింది. 'నీది కాదు శశీ నాదీ అదృష్టము. నీవంటి సుకుమార సుగుణ సంపత్తిని, కళావతిని భార్యగాపొందుట మెంతవారికి? మనమీనాటి నుండి దంపతులం ఒకేమాటగా ఒకేప్రాణిగా మెలగాలి' అన్నాను కౌగిట చేర్చుకుంటూ. ఆమె వేడి నిట్టూర్పులతో సుకుమారంగా ఒరిగిపోయింది.

× × × ×

పెళ్లయిన వారానికే ఉద్యోగమయింది. క్రొత్తవూరు. అన్నింటికీ దూరమయ్యానని అనిపించింది. కానీ నాకు తోడుగా నా శశి వుండనే వుంది. అందుకే మా నాన్నగారు పట్టుదలతో పెళ్లి చేశారు. కొత్త కాపురంతో ఆవూరిలో ఆ కొత్త జాబులో స్థిరపడ్డాను. నా శశి అదృష్టం వల్ల ధనానికి లోపం లేదు. గౌరవ మర్యాదలకి హద్దేలేదు. సంసారమంటే మాదీ అనుకున్నాను. శశి పుట్టింటివారు, మా నాన్నగారూ, అమ్మగారూ తరచు వచ్చి చూసి పోతూండేవారు. పెళ్లయి సంవత్సరన్నర కావచ్చింది. ఇద్దరి ప్రాణాలూ, ఇద్దరి మనసులూ మాటలూ ఒక్కటిగావై మెలిగాము. ఇప్పుడు మూడో వ్యక్తికి మామధ్య తావు ఏర్పడింది. నెలలు నిండగానే పుట్టింటివారు వచ్చి శశిని తీసుకు వెళ్ళారు. నెలనుండీ నాకదో మతిమరపు

మా ఖాతాదారులకు, వాడుకదారులకు
హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు.




ఎల్లప్పుడూ
బషీర్ జూనియర్
బీడీలనే
ఉపయోగించి
ఆనందము
పొందండి.

: తయారించువారు :

V. M. BASHEER AHMED
BASHEER BEEDI FACTORY
16, Bakiyath St. Vellore (N.A.)

అదో చింత, శశిగురించే ఆలోచన! బద్ధకంగా... వండుకు తిని ఆలోచనలో నిమగ్నమయ్యేవాడిని. శశి వారానికి రెండు వుత్తరాలైనా వ్రాసేది. వాటికి తీరికగా జవాబులిచ్చేవాడిని. ఆ వుత్తరాన్నే శశిగా ఎంచుకొని తృప్తిపడేవాడిని. ఎంత బాగా వ్రాస్తుంది! ఆ వాక్యాలలో పెద్ద పెద్ద కవిత్వపు మాటలు దొర్లుతాయి. తన మాతృభాష తెలుగని నిరూపిస్తాయా లేఖలు.

నేడు ఈరోజు ఎంత సుదినం? తనకొక ముద్దుల కొడుకు. సమాజంలో 'తండ్రి' అనిపించుకోబడ్డ మొదటి దినము. శశి ఎంతసంతోషంగా వుందో! అమాయకపు అమ్మ. టైం చూశాను. పదకొండున్నర. రైలు వచ్చే వేళ నాలుగు. బాబుని, శశిని చూడాలని మనసు పదేపదే కోరుతూంది నిద్ర దూరమైంది. ఆలో

చనాతరంగాలు మదిని ఆవరించుకొంటున్నాయి. కళ్లు మూసుకు పడుకున్నాను. గడియారం మూడు గంటలు కొట్టింది. లేచి హేండు బేగ్ సర్దుకొని బయల్దేరాను. బయట చీకటి కాటుకలా పూయబడి యుంది. ఎక్కడనుండో పిట్టల అరుపులు లీలగా వినిపిస్తున్నాయి. లైటార్పి తలుపులు వేయబోయాను. కాలికి గుమ్మం తగిలి బోర్లాపడబోయాను. నిద్ర మత్తును కొని సంబాళించుకున్నాను. చల్లని గాలి ప్రవాహం జోరుగా వీచింది. బరువుగా నున్న కనురెప్పలు తేలిక పడ్డాయి. ప్రశాంతంగా తేలికగా వున్న మనసు ఆలోచనలతో బరువెక్క సాగింది. ఒంటరిగా వదిలిన ఇల్లుబోసిగా కనబడింది. చిలుకా గోరువంకా లేని పంజరంలా కనిపించింది పెదవులెందుకో ఆందోళనగా వణికాయి...అసందర్భపు ఆందోళనను అరికట్టుకుంటూ స్టేషను చేరాను.

ఇల్లు చేరేసరికి ఉదయం ఎనిమిదయింది. గుమ్మంలో ఎవరూ తారస పడలేదు, ఐనా నేనొస్తానని ఎవరికి తెల్సు? ఇంటికి అల్లుడు వస్తే ఎంత ఆర్భాటం చేసేవారు! నేరుగా నడిచాను. శశి యింకా మంచం మీదే పడుకొని వుంది. నీరసంగా వున్న ఆమె కళ్ళు మెరుస్తున్నాయి. బాబు...అమ్మను అంటిపెట్టిపడుకొని వున్నాడు. గదిలో మామగారూ అత్తగారూ కూడా వున్నారు. డాక్టరుగారు కూడ కనుపించేసరికి భయమేసింది...శశి కళ్ళు ఆనందంగా విప్పుకొన్నాయి. లేత మొగ్గలా పడుకొని వున్న బాబు కొంచెం కదిలాడు. శశి...మెల్లగా రమ్మని సైగ చేసింది. మాట్లాడకుండానే కదలి వెళ్ళాను. నెమ్మదిగా నా చేతులు ఆమెచేతులలోకి తీసుకుంది. ఆమె కరకమలములు నాచేతి స్పర్శకు కందిపోయాయి. బాబును చూపిస్తూ.

'బాబండి! మనబాబు'...చూశారా... అంది ఆదుర్దాగా.

'చూశాను అందుకే వెంటనే వచ్చాను. నీవంట్లో ఎలా వుంది?...'అడిగాను కుతూహలంగా.

శశి పెదాలు వణికాయి. జవాబురాలేదు. కళ్లు మూసుకొని ప్రక్కగా తిరిగింది.

'దానికి చాలా సీరియస్‌గా వుంది బాబూ మాట్లాడించకు...' మామగారి మాటలు వినిపించాయి. నిల్చున్న నేల క్రుంగినట్లయింది.

'ఏమయింది?' అన్నాను ఆదుర్దాగా కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి

'మీరేం దిగులు చెందకండి; నా విధి నేను తప్పక నిర్వహిస్తాను.' డాక్టరుగారన్నారు. కళ్లు చీకట్లు కమ్మాయి. శశి...నాశశి...కూలిపోయాను.

పావుగంట గడచింది. డాక్టరుగారు శశికి ఇంజక్షన్ ఇస్తున్నారు. మౌనంగా చూశాను. పది నిముషాలైంది. అందరూ ఆతురత ప్రకటించారు. శశి కళ్ళు తెరచింది. అందరికళ్ళల్లో ఆనందం పరవళ్ళు త్రొక్కింది. వాడిన పుష్పం చిగురి నట్లయింది. బాబు తిరిగి కదిలాడు. శశి కన్నుల్లో నీరు తిరిగింది. నిశ్చేష్టుడనయాను. ఆ నీరే సుడిగుండంలా...నేనందులో గిరగిరా తిరిగినట్టయింది. ఎన్నడూ చూడని శశి కళ్ళలో నీరు...

'బాబు జాగ్రత్త' శశి గొంతుక బొంగురుబోయింది. మైకం ఆవరించింది. అంతే!!... గోడున ఒక్కటే ఏడ్పు...పెడబొబ్బలు ... చెవులు చిల్లులు బడ్డాయి. శూలపు పోట్లు...

శశి ఇక లేదు...శశి ముఖాన్ని చేరదీసి ఎంతో విలపించాను. ఆ ముఖంలో నూతనత్వమేమీ లేదు. మార్పే లేదు.